Namasthe Telangana                                    01-24/05/15

# ఆర్‌వోబీలే టార్గెట్

**మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జీలు పూర్తిచేయడమే లక్ష్యం**

**సికింద్రాబాద్‌కు కనెక్టివిటీపై దృష్టిపెట్టిన మెట్రో అధికారులు**

నమస్తేతెలంగాణ, సిటీబ్యూరో: మెట్రోరైల్ ప్రాజెక్ట్‌లో అత్యంత క్లిష్టమైన ఆర్‌వోబీలను టార్గెట్‌గా పెట్టుకున్నారు మెట్రోరైల్ అధికారులు. నాగోలు నుంచి సికింద్రాబాద్ వరకు కారిడార్‌ను అనుసంధానం చేయాలని నిశ్చయించారు. కారిడార్ -3లో మెట్టుగూడ నుంచి సికింద్రాబాద్ వరకు అలుగడ్డబావి, చిలకలగూడ, ఓలిఫెంటా బ్రిడ్జిలను దాటాల్సి ఉంది. వీటిని దాటితేనే సికింద్రాబాద్ వరకు కనెక్టివిటీ సాధ్యమవుతుంది. కానీ మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలను పూర్తిచేయాలంటే సవాల్‌తో కూడుకున్న అంశం. ఏడాదిలోగా వీటి నిర్మాణాన్ని పూర్తిచేయాలని హెచ్ఎంఆర్ అధికారులు కంకణం కట్టుకున్నారు. కారిడార్ -1లో భరత్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని రెండు మాసాల్లో విజయవంతంగా పూర్తిచేశారు. ఇక్కడి సామగ్రిని త్వరలోనే ఓలిఫెంటా బ్రిడ్జి వద్ద చేపట్టే పనుల కోసం వినియోగించనున్నారు. ఇక్కడ పనులు చేపట్టడానికి అడ్డంకిగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించడానికి హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్అండ్‌టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంపీ నాయుడు సికింద్రాబాద్ ప్రాంతంలో శనివారం సంయుక్తంగా పర్యటించారు. లేఖాభన్ నుంచి చిలకలగూడ వరకు కాలినడకన తిరుగుతూ సమస్యలను పరిశీలించారు.



చిలకలగూడలో పర్యటిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి, ఎంపీనాయుడు

**ట్రాఫిక్ బ్లాక్‌లివ్వడమే ఆలస్యం..**

ఈ ప్రాంతంలో పనులు చేపట్టడానికి రైల్వేశాఖ రైళ్ల రాకపోకలను.. విద్యుత్ సరఫరాను నిలిపివేస్తూ ట్రాఫిక్ బ్లాక్‌లను కేటాయించాల్సి ఉంది. ఇందుకోసం ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ వర్గాలు రైల్వేశాఖకు దరఖాస్తు చేసుకున్నాయి. ఇదే అంశాన్ని రైల్వేశాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. రైళ్లను మౌలాలిలోనే ఆపాలన్న అంశంపై చర్చలు సాగిస్తున్నారు. ఇవి కొలిక్కిరాగానే ట్రాఫిక్ బ్లాక్‌లను రైల్వేశాఖ కేటాయిస్తుంది. ఆతర్వాత పనులు చేపడతామని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

**రైల్వే ఓవర్ బ్రిడ్జి స్పాన్ వ్యవధి**

| | |
|---|---|
| అలుగడ్డ బావి | : 46 మీటర్లు |
| చిలకలగూడ | : 65 మీటర్లు |
| ఓలిఫెంటా బ్రిడ్జి | : 83 మీటర్లు |

**చేయాల్సినవివే..**

జూన్ 30లోపే ఈ ప్రాంతంలోని నీటి సరఫరా లైన్లు, 132 కేవీ విద్యుత్ లైన్, వర్షపు నీరు, మురుగునీటి కాల్వలను తొలగించి ప్రత్యామ్నాయంగా కొత్త లైన్లు వేయాలి.

లేఖాభవన్ నుంచి చిలకలగూడ వరకు మెట్రోపనులు చేసుకోవడానికి వీలుగా బారికేడ్లు ఏర్పాటు చేయాలి.

ప్రాజెక్ట్‌లో వినియోగించే పరికరాలు, సామగ్రిని డంప్ చేసుకోవడానికి రైల్వేశాఖకు చెందిన స్థలాన్ని చదును చేసి సిద్ధంగా ఉంచాలి.

గోపాలపురం పోలీస్‌స్టేషన్‌ను కూల్చివేసి స్థల స్వాధీనం.

లేఖాభవన్ నుంచి చిలకలగూడ వరకు 150 ఫీట్ల విస్తీర్ణంలో రెండు లైన్ల రోడ్డు విస్తరణ పనులు.

Sakshi Dt 24/05/15

# ఏడాదిలో ఆర్‌ఓబీల నిర్మాణం పూర్తి



పనులు పరిశీలిస్తున్న మెట్రో ఎండీ ఎన్‌వీఎస్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: వచ్చే ఏడాదిలోగా మూడు ఆర్‌ఓబీల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు మెట్రోరైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్‌లోని ఒలిఫెంటా బ్రిడ్జి, చిలుకానగర్, ఆలుగడ్డ బావి రైల్ ఓవర్ బ్రిడ్జి పనులను ఏడాదిలోపు పూర్తి చేసి నాగోల్ నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వరకు మార్గం సుగమం చేయనున్నట్లు పేర్కొన్నారు. శనివారం ఆయన పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పర్యటించారు. మూడు చోట్ల డ్రైనేజీ, విద్యుత్తు, మంచినీటి పైప్‌లైన్లను వేరే చోటకు మార్చి పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.